తరగతి: **5**వ, విషయము:తెలుగు

పాఠం పేరు: **నీతి పద్యాలు**,వీక్లీ పీరియడ్ ప్లాన్ అవసరమాగు

పిరియర్లు-**5** కాంప్లెక్స్: ప్రభుత్వ ఉన్నత పాఠశాల గజ్వేల్.

మండలం : గజ్వేల్.

తెలుగు:వారపు/ **పాఠ్యప్రణాళిక-20 వారం**

పీరియడ్ /రోజు	పాఠం అంశం	పాఠం ఆదారిత అభ్యసన పలితాలు	సూక్ష్మ సామర్థ్యాలు	కృత్యాలు i) 45 ని	ii) 45 ని	TLM
1	నీతిపదాలు/ ముఖచిత్రం	శీర్షిక గూర్చి మాట్లాడుతారు. ఉపాధ్యాయులు చెప్పే విషయాలు. అవగాహన చేసుకుంటారు. పద్యంలోని కఠిన పదాలను అర్థంచేసుకుంటారు.	ముఖచిత్రంలోని పద్యాన్ని లయబద్ధంగా చెప్పడం నేర్చుకుంటారు. సన్నివేషాన్ని అవగా - హన చేసుకుంటారు			
2	నీతి పద్యాలు పిల్లలూ! ఇట్లాచేయండి	పద్యం విన్న చదివిన అంశాలోని విషయం చిత్రాల గురుంచి మాట్లాడగలరు. చిత్రాలను చూచి పాఠ్యాంశా విషయాలను ఊహించగలరు.	పాఠం చిత్రం చూసి మాట్లాడగలరు. పాఠం చదివి అర్థం కాని పదాల కిందగత గేయగలుగుతారు.			కథల పుస్తకాలు -పద్యాల చార్టు
౩	నీతి పద్యాలు నన్నయ రాసిన మొదటి 2 పద్యాలు	పద్యాన్ని రాగయుక్తంగా పాడగలుగుతారు. పద్యభావాను తెలుసుకొని సత్ప్రవర్తనను అలవర్చుకుంటారు	కీలక పదాల ద్వారా పద్యం, భావాన్ని అవగాహన చేసుకుంటారు .			పద్యాల చార్టు -కథల పుస్తకాలు Activity Cards
4	నీతి పద్యాలు. తిక్కన రాసిన వ, 4వ పద్యాలు	పద్యాన్ని రాగయుక్తంగా చదువ గలుగుతారు పద్యాన్ని అర్థం చేసుకొనిమంచిఅలవాట్లను అలవర్చుకుంటారు.	ద్యం భావాన్ని వారి సొంత మాటల్లో చెప్పగలుగు. పద్యాన్ని రాగయుక్తంగా పాడగలుగుతారు.			**text Books Black Borad పద్యాల చార్ట్ Activites Sheet**
5	నీతి పద్యాలు ఎఱ్ఱన రచించిన 5వ, 6వ పద్యాలు	పద్యాన్ని రాగయుక్తంగా పాడగలుగుతారు పద్యాలను అర్థం చేసుకొని భావాన్ని గ్రహించగలుగుతారు	కోపం, పిసినారి తనం, అత్యాశ అనేవి చెడు లక్షణాలని గ్రహిస్తాడు.			పద్యంలో ఉన్న chart, కథల పుస్తకాలు నల్లబల్ల, పాఠ్యపుస్తకం

6	నీతి పదాలు పాఠ్యాంశం ముఖచిత్రం	శీర్షిక గూర్చి మాట్లాడతారు. ఉపాధ్యాయురాలు చెప్పే విషయాలను అవగాహన చేసుకుంటున్నారు. పద్యంలోని పదాలను మరియు పద్య భావాన్ని అర్థం చేసుకుంటారు.	ముఖచిత్రం లోని పద్యాన్ని లయబద్ధంగా పాడడం నేర్చుకుంటారు ముఖచిత్రం లోని చిత్రాల ద్వారా సన్నివేశాన్ని అవగాహన చేసుకుంటారు.			పద్యంలోఉన్న Chart Black Borad Piece of Chalk Text Book

పీరియడ్ ప్లాన్ -1

తరగతి :5వ విషయం: తెలుగు

పాఠ్యాంశం: నీతి పద్యాలు

---

1)పలకరింపు :శుభోదయం పిల్లలు

2)ఉమ్మికీకరణ :*పిల్లలు మీకు తెలిసిన ఇద్దరు కవుల పేర్లు తెలపండి . ఏమన్నా వేమన, పోతన. *వేమన పద్యమును చెప్పి వినిపించండి .

3)మౌఖిక సామర్థ్యాల సాధన :పాఠ్య పుస్తకం ,బ్లాక్ బోర్డ్ ,చార్ట్స్.

*** చిత్రంలో ఉన్న పద్యాన్ని అక్షర దోషాలు లేకుండా చెప్పడం.**

4)కీలక పదాలు :ముమ్మారు ,క్రమముగా ,చేర్చరాదయా

5)పట్టణ కృత్యాలు నల్లబల్ల పై రాసిన కీలక పదాలను మొదట ఉపాధ్యాయుడు చదివి వినిపించాలి.
***రెండవసారి ఉపాధ్యాయుడు తాను చదువుతూ పిల్లలతో పలకరించాలి *పిల్లలతో వ్యక్తిగతంగా చదివించాలి**
***అవగాహన కృత్యాలు ముఖచిత్రంలో పాప ఏం చెబుతుందో ఊహించి చెప్పండి.**

***ఈ పద్యం ద్వారా అర్థమైన విషయాన్ని చెప్పండి**

***మీకు తెలిసిన నీతి పద్యం చెప్పండి మూల్యాంకనం *పద్యంలోని పదాలకు అర్థాలను చెప్పండి *పద్యంలో వచ్చిన కఠిన పదాలను ఉత్తలేఖను రాయండి ?**

BY

B.SWAPNA S.G.T,MPHS BANGALVENKATAPUR .

A.BALAMANI S.G.T, MPPS MAQTHAMSANPALLY

పీరియడ్ ప్లాన్-2

తరగతి : 5వ. విషయం: తెలుగు

పాఠ్యాంశం: నీతి పద్యాలు బోధన అభ్యసన సమయం 90"

బోధన అంశం: పిల్లలు ఇలా చెయ్యండి

1. అభ్యసన ఫలితాలు:

1. పద్యం విన్న చదివిన అంశాల్లోని విషయం సంఘటనలు

చిత్రాలు, పాత్రలు శీర్షిక మొదలైన వాటిపై మాట్లాడగలరు తమ అభిప్రాయాలను చెప్పగలరు సారాంశం చెప్పగలరు .

2. చిత్రాలను చూసి పాఠ్యాంశా విషయాలను ఊహించగలరు

2. సూక్ష్మ సామర్థ్యం:

1. పాఠం చిత్రం చూసి మాట్లాడగలుగుతారు

2 పాఠం చదివి అర్థం చేసుకొని పదాల కింద గీయగలుగుతారు

3. గీత గీసిన పదాలకు అర్థాలను తెలుసుకోగలుగుతారు

4. గీత గీసిన పదాలకు అర్థాలను తెలుసుకోగలుగుతారు

3. కృత్యాల నిర్వహణ -సోపానాలు

1 పలకరింపు: శుభోదయం పిల్లలు

2.పునఃశ్చరణ: నీతి పద్యాలు పాఠంలోని చిత్రంలోని పద్యం చిత్రాలను చూపించి పిల్లలచే మాట్లాడించడం, మౌఖిక సామర్థ్యాలు సాధన మాట్లాడించడం, పద్యాన్ని పాడి వినిపించాలి, పద్యంలో ఉన్న కొత్త పదాల కింద గీత గీంచాలి

4. కీలక పదాలు:

గీత గీసిన కొత్త పదాలను నల్లబల్లపై రాయాలి ,నల్లబల్లపై రాసిన కొత్త పదాలను చదవమని చెప్పాలి ఉదా: ఇరుమారు, ముమ్మారు, కాచి, గ్రామము

5.పఠనకృత్యాలు: ఉపాధ్యాయుడు తను ఒకసారి చదివి వినిపించాలి, రెండవసారి ఉపాధ్యాయుడు తను చదువుతూ పిల్లలచే పలికించాలి, మూడవసారి పిల్లలతో వ్యక్తిగతంగా చదివించాలి

5. అవగాహన కృత్యము: పద్యము చదివి అర్థం కాని పదాల కింద గీత గీంచాలి, గీత గీసిన పదాలకు అర్థాలను సొంత వాక్యాల ద్వారా చెప్పించాలి, పాఠ్యపుస్తకంలోని పద్య భావాన్ని తెలుసుకునే విధంగా ప్రోత్సహించాలి

7. మూల్యాంకనం: పద్యమును నేర్చుకొని అర్థాలు ఉత్తలేఖనం రాయడం

BY

P. నర్మదా ups ముట్రాజ్ పల్లి

G. లతామంగేశ్వరి ups ముట్రాజ్ పల్లి

కాలాంశ పతకం/పీరియడ్ ప్లాన్ 3 తరగతి:5 వ

విషయం: తెలుగు వారం: 20 వారం

పాఠ్యాంశం :నీతి పద్యాలు బోధన సమయం 90ని" బోధనాంశం మొదటి రెండు నన్నయ రాసిన పద్యాలు (అలిగిన నలుగక పలుమార్ శబ్దములు)

అ) పీరియడ్ పూర్తయ్యేసరికి సాధించాల్సిన అభ్యాసన ఫలితాలు - *సూక్ష్మ సామర్థ్యాలు.

1)తాము చదివిన అంశాల్లోని విషయం సంఘటనలు చిత్రాలు ,పాత్రలు, శీర్షిక మొదలైన వాటిపై మాట్లాడగలరు తమ అభిప్రాయాలను సహితుకంగా చెప్పగలరు

.2)పద్యాలను రాగయుక్తంగా పాడగలడు *నిత్యజీవితంలో సత్ప్రవర్తనను అలవర్చుకుంటాడు .

3)సూక్ష్మ సామర్థ్యాలు :1)పద్యంలోని అపరిచిత పదాలకు అర్థాలను తెలుసుకుంటాడు

2) పద్యాలను రాగయుక్తంగా ఆలపిస్తాడు

3)పద్య సారాంశాన్ని అర్థం చేసుకుంటాడు

(ఆ) కాలాంశవిభజన-కృత్యాల నిర్వహణ-సోపానాలు 45 ని "

1పలకరింపు: శుభోదయం పిల్లలు!

2. పునఃశ్చరణ:

పిల్లలు మీకు తెలిసిన ఏదైనా ఒక నీతి పద్యం చెప్పండి, మహాభారతాన్ని సంస్కృతంలో ఎవరు రచించారు ,కవిత్రయము అనగా ఎవరెవరు

3. మౌఖిక సామర్థ్యాల సాధన/మాట్లాడించడం:

నన్నయ రాసిన రెండు పద్యాలను రాగయుక్తంగా పాడి వినిపించాలి, పద్యంలోని కొత్త పదాల కింద గీత గీయించాలి, పద్య భావాన్ని అర్థం చేయించాలి.

5. కీలక పదాలు:

గీత గీసిన కొత్త పదాలను నల్లబల్లపై రాయాలి ఉదా:యెగులు, ప్రతి వచనంబుల్, బన్నము, ధర్మాత్ముడిలా, శపథంబులు, సమ ప్రియభాషలు, విద్యా వినయ అంబులు, కాపురుషులకు ను, నల్లబల్ల పై రాసిన కొత్త పదాల కింద గీత గీయించాలి

5.పఠన కృత్యాలు: కీలక పదాలను చదివించాలి, ఉపాధ్యాయుడు తను ఒకసారి పద్యములు చదివి వినిపించాలి, రెండవసారి ఉపాధ్యాయుడు పద్యాన్ని తాను చదువుతూ పిల్లలతో పలికించాలి, మూడవసారి పిల్లలతో వ్యక్తిగతంగా పద్యాలను చదివించాలి

6. అవగాహన కృత్యాలు:

నల్లబల్లపై రాసిన కీలక పదాలను పలికిస్తూ అర్థాలను వివరించి చెప్పాలి, అన్ని పదాలకు అర్థాన్ని వివరించి తర్వాత భావాన్ని చెప్పాలి

7. మూల్యాంకనం: పద్యంలోని కీలక పదాలను ఉక్తలేఖనం చేయించాలి పద్యాలను పదాభంగం లేకుండా రాయించాలి

(ఇ) అభ్యసన కృత్యాలు:

1. నమూనా కృత్యం: నమూనా కృత్యాన్ని ఉపాధ్యాయుడు చేసి చూపించాలి

2 పిల్లలచే చేయించడం:మళ్లీ మళ్లీ ఒట్టు పెట్టుకోవడం దీనికి సరిపోయే పదాన్ని వెతికి రాయండి

_____

2 కింది పద్య పాదాలను సరిచేసి రాయండి

పలుకక_____ _____ధర్మాయౌడిలన్

(ఈ) కథలు చెప్పడం చదివించడం:

ఏదైనా ఒక కథను ఉపాధ్యాయుడు చెప్పాలి దానిని చదివి వినిపించాలి. పిల్లలకు చూపుతూ చదివించాలి పిల్లలు సొంతంగా చదివేలా ప్రోత్సహించాలి.

By

S శ్యామల mpps సంగాపూర్

B. విద్య mpps సంగాపూర్

- **కాలాంశ పథకం/పీరియడ్ ప్లాన్ -4**
- **తరగతి-5 వ విషయం: తెలుగు**
- **పాఠ్యాంశం: నీతి పద్యాలు బోధనాంశం: నీతి పద్యాలలో 3వ 4వ పద్యాలు బోధన సమయం: 90 నీ "**

(ఆ) పీరియడ్ పూర్తయ్యేసరికి సాధించాల్సిన అభ్యసనా ఫలితాలు:

విద్యార్థి పద్యాన్ని ధారాళంగా చదవడం భావం చెప్పగలగడం

సూక్ష్మ సామర్థ్యాలు: భావాన్ని వారి సొంత మాటల్లో చెప్పగలగడం

బోధనోపకరణలు: పాఠ్య పుస్తకం, నల్లబల్ల ,పద్యాల చార్ట్

(ఆ) కాలాంశ విభజన -కృత్యాల నిర్వహణ -సోపానాలు:

1పలకరింపు: శుభోదయం పిల్లలు అందరూ బాగున్నారా అందరూ ఇంటిపని చేసుకొని వచ్చారా

2. పునఃశ్చరణ: సరే పిల్లలు నిన్న మనం రెండు నీతి పద్యాలు నేర్చుకున్నాం కదా ఒకసారి నిన్న నేర్చుకున్న పద్యాలను చదివి భావం కూడా చెప్పుకుందాం

ఒక విద్యార్థితో పద్యం చెప్పించి భావం చెప్పించడం సరే పిల్లలు ఈరోజు మనం తిక్కన్న గారు రచించిన పద్యాలను గురించి నేర్చుకుందాం

3. మౌఖిక సామర్థ్యాల సాధన/మాట్లాడించడం: ప్రశ్న 1 పిల్లలు కవిత్రయం అంటే ఏమిటి?

ప్రశ్న 2 నీతి పద్యాలను ఎందుకు నేర్చుకోవాలి?

4. కీలక పదాలు: కింది పదాలను ఉపాధ్యాయుడు పలుకుతూ నల్లబల్లపై రాయాలి

ధర్మాత్ములకు నిష్ఠురతన్

మందంబు. మనమున

సజ్జనులైన. వెడలున్

వినయం. యదీప

5.పఠన కృత్యాలు :

ఉపాధ్యాయుడు ధనమును, విద్యయు ,వంశము-------- ----------అనే పద్యం చదివి వినిపించాలి.

రెండవసారి ఉపాధ్యాయుడు తను చదువుతూ పిల్లలకే పలికించాలి

మూడవసారి పిల్లలతో వ్యక్తిగతంగా చదివించడం

6. అవగాహన కృత్యం: చెప్పిన పద్యం యొక్క భావంను పదం పదం విడదీస్తూ చెప్పడం పద్యమును చదివించడం

7.మూల్యాంకనం:

1. నూర్వినాద అంటే ఏమిటి?

2. మంచి వారి లక్షణం ఏమిటి?

3. ఇతరులతో ఏవిధంగా మాట్లాడాలి?

8. అభ్యసన కృత్యాలు (సామర్థ్యాలు సాధన): రెండు పద్యాల నుండి వర్ణమాలలోని అక్షరాల ఇచ్చిన చదరాలలో రాయండి ఇప్పుడు వచ్చిన అక్షరాలతో మీకు వచ్చే రెండు మూడు అక్షరాల పదాలు తయారుచేయండి

ఉదా: ధర. దవడలయ. కడవ

కథలుచెప్పడం ,చదివించడం: ఏదైనా ఒక కథను ఉపాధ్యాయుడు చెప్పాలి దానిని చదివి వినిపించాలి. పిల్లలకు చూపుతూ చదివించాలి పిల్లలు సొంతంగా చదివేలా ప్రోత్సహించాలి

By

K. భాగ్యమ్మ R@R కాలనీ

V. అనిత mpps అహ్మద్నగర్

కాలాంశం పథకం పీరియడ్ ప్లాన్ -5

తరగతి: 5 విషయం: తెలుగు

వారం: 20వ బోధనాభ్యాసన సమయం 90 ని "

పాఠ్యాంశం: నీతి పద్యాలు బోధన అంశం: పద్యం-5 (పాపముల కెల్లా)

(ఆ) పీరియడ్ పూర్తయ్యే సరికి సాధించాల్సిన అభ్యసన ఫలితాలు-సూక్ష్మసామర్థ్యాలు

1అభ్యసన ఫలితాలు: విన్న పద్యాలను రాగయుక్తంగా పాడగలుగుతాడు ,పద్య భావాలను సొంతమాటల్లో చెప్పగలుగుతాడు

2. సూక్ష్మ సామర్థ్యాలు: పద్యాలకు సంబంధించిన బొమ్మలను చూసి భావాన్ని అర్థం చేసుకోగలుగుతాడు కోపం ,పిసినారితనం, అత్యాశ అనేది చెడు లక్షణాలని గ్రహిస్తాడు. మనకు చెడు చేసిన వారికి కూడా మంచి చేయడమే ధర్మంగా భావిస్తాడు.

(ఆ) కాలాంశం విభజన -కృత్యాల నిర్వహణ- సోపానాలు. 45 ని "

1. పలకరింపు: శుభోదయం పిల్లలు బాగున్నారా!

2.పునఃశ్చరణ: 1.ఏ లక్షణాలు కలిగి ఉన్నవాడు గర్వం లేకుండా ఉంటాడు 2.ధనము విద్యయు వంశము పద్య మును మౌఖికంగా చెప్పండి3. అహంకారం అనేది మంచి లక్షణం చెడు లక్షణమా? 4.తనువున విరిగిన వెలుగుల అనే పద్యం నుండి మనం నేర్చుకున్న నీతి ఏమిటి?

3. మౌఖిక సామర్థ్యాల సాధన మాట్లాడించడం: 1 5 వ 6 వ పద్యాలకు సంబంధించిన బొమ్మలను చూస్తే మీకు ఏమనిపిస్తుంది?

2. మనం మన మిత్రులకే సహాయం చేయాలా?

3. కోపం పిసినారుతనం అనేది ఎలాంటి లక్షణాలు?

4. అత్యాశ అంటే ఏమిటి?

5. మీ తరగతిలో పిసినారి వాళ్లు ఎవరైనా ఉన్నారా?

4. కీలక పదాలు: క్రోధము , ధార్మికుడు, శరణం బన్నీ, శత్రువు, బ్రీతీ, ధర్మం

5. పఠన కృత్యాలు: పద్యాన్ని రాగయుక్తంగా పాడి వినిపించడం, పిల్లలచే పద్యాన్ని పాడించడం

6. అవగాహన కృత్యం: కృత్యం 1

చార్ట్ పై రాసిన పద్యాలను విద్యార్థులచే పాడించడం

కృత్యం 2.

నల్లబల్లపై రాసిన కీలక పదాలను పద్యంలో గుర్తించి చదవండి రాయండి.

7. మూల్యాంకనం:

పై రెండు పద్యాల నుండి మీరు గ్రహించిన నీతి ఏమిటి?

(ఇ) అభ్యసన కృత్యాలు (సామర్థ్యాలు సాధన):

1.నమూనా కృత్యం: నల్లబల్ల పై రాసిన కీలక పాదాలకు అర్థాలను రాయించడం చదివించడం, పద్య పాదాలను గజిబిజిగా రాసి విద్యార్థులచే క్రమ పద్ధతిలో రాయించడం, మహా ప్రాణ అక్షరాలను గుర్తింపజేయడం.

2. పిల్లలచే చేయించడం:

పద్యాలలోని సరళ, గుణింత, దిత్వాక్షర ,సంయుక్తాక్షర పదాలను గుర్తింపజేయడం.

(ఈ) కథలు చెప్పడం చదివించడం: పిసినారి పాపయ్య కథను వినిపించడం చెప్పడం, వేటగాడు- అత్యాశ కథను చెప్పడం, విద్యార్థులచే సొంత మాటల్లో కథను చెప్పడం.

By

M. యాదలక్ష్మి mpps jaligon

P. ఆదిలక్ష్మి ups sangupally